



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్        ఎడిటర్ : గోర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 05

సంచిక : 05

## నేపథ్యం : కృతజ్ఞత - ధర్మ నిరతి


కార్తిక పౌర్ణమి


నవంబర్ 30, 2020

| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | అలవికాని దివ్యలీలలతో దీన జన సంరక్షణ చేస్తున్న శ్రీ స్వామి వారు మన నుంచి కోరేది ఏమిటి? అని ప్రశ్నించి "కృతజ్ఞత-ధర్మనిరతి" అని శ్రీ సార్ ఈ స్పీచ్ లో వివరిస్తారు: http://saimastersevatrust.org/Speeches/Aradana24th2007.mp3 |


తన యందు నఖిల భూతము లందు నొకభంగి; సమహితత్వంబున జరుగువాఁడు;


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

పెద్దలఁ బొడగన్న భృత్యునికైవడిఁ; జేరి నమస్కృతుల్ చేయువాఁడు;

కన్నుదోయికి నన్యకాంత లడ్డం బైన; మాతృభావము సేసి మరలువాఁడు;

తల్లిదండ్రుల భంగి ధర్మవత్సలతను; దీనులఁ గావఁ జింతించువాఁడు;

సఖుల యెడ సోదరస్థితి జరుపువాఁడు; దైవతము లంచు గురువులఁ దలఁచువాఁడు

లీల లందును బొంకులు లేనివాఁడు; లలిత మర్యాదుఁ డైన ప్రహ్లాదుఁ డధిప!




సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ సమాధి


**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

# సంపాదకీయం



## ధ్యానం - ధ్యేయం


### కృతజ్ఞత - ధర్మనిరతి

**(1) ధ్యానాభ్యాసం అనే బండికి ఉండాల్సిన "రెండు చక్రాలు"?**

క్రిందటి నెల శీర్షికలో ధ్యానం గురించి కొంత వివరించు కొన్నాము. ఈ శీర్షికలో **ధ్యానాభ్యాసం** కొనసాగాలి అంటే, ధ్యానం అనే బండికి ఉండే 'రెండు-చక్రాలు' ఏమిటి? ఆ రెండు-చక్రాలూ సరిగ్గా పనిచేయాలంటే ఏంచేయాలి? అనే విషయాలు స్మరించుకుందాము. ముందుగా నిరంతరం జరగాల్సిన ఆ "ప్రయాణం" గురించి, దాని "ఆవశ్యకత" గురించి, పొంచి ఉండే "ప్రమాదాలు" గురించి స్మరించుకుందాం!

ఆ రెండు చక్రాలను బాబా "**నిష్ఠ-సబూరి**" అంటే, వెంకయ్యస్వామి "**సత్యం-ధర్మం**" అని, భరద్వాజ మాస్టర్ గారు "**వివేక-వైరాగ్యాలు**" అని, "**శరణాగతి-విశేషప్రయత్నం**" అని సుబ్బరామయ్యసార్ వివరించారు. వాటిలో భాగంగా ప్రత్యేకంగా "<u>కృతజ్ఞత</u>" ఒక చక్రంగా, "<u>ధర్మనిరతి</u>" ఇంకొక చక్రంగా ఈ శీర్షికలో అవగాహన చేసుకునే ప్రయత్నం చేద్దాం. "నిష్ఠ",





"సత్యం", "వివేకం", "శరణాగతి" అనే పదాలు నిజానికి వేర్వేరుగా ఉన్నా, అవన్నీ ఒకే అంశాన్ని సూచిస్తే (మనిషి నడవడానికి కుడికాలు ఉపయోగపడినట్లు), తక్కిన పదాలన్నీ - "ధర్మం", "వైరాగ్యం", "విశేషప్రయత్నం" - మరొక అంశాన్ని (ఎడమకాలు) సూచిస్తూ మొదటి దానికి దోహదం చేస్తూ, దానితో కలిసి భగవత్/సద్గురు కృపకు పాత్రులుగా చేస్తుంది. ఈ రెండు కాళ్ళల్లో ఒక్కటి సరిగ్గా పని చేయకున్నా (**కృతజ్ఞత,** ఎరుక: సత్యాన్ని, సత్య స్వరుపుడైన గురువు చేసే మేలు గుర్తింపు - లోపించినా, లేక **ధర్మనిరతి** లోపించినా) మన ప్రయాణం కుంటుపడుతుంది.

సాక్షాత్తు త్రిమూర్తి స్వరూపుడైన సద్గురువు / జగద్గురువు మన వద్దకు వచ్చి, వారి అవ్యాజ కరుణా కటాక్షాన్ని, సాన్నిధ్యాన్ని ప్రసాదించి- ఆయన మనకు దత్తం అయినా (దత్తాత్రేయునిగా), మనం వారి నుండి ఏమీ పొందని వారమై వారికీ, వారి ప్రతిరూపమైన సమస్త ప్రకృతికీ తీరని ద్రోహం చేసిన వారమై, అధోగతి పాలు అయ్యే ప్రమాదం ఎప్పుడూ మనతోనే ఉంటుంది! అలాకాక ఈ అసమాన సద్గురుమూర్తుల ప్రేమను, కరుణను గుర్తించి,

కృతజ్ఞతతో-ధర్మాచరణతో మెప్పించిన వారికి ఆ భగవంతుడే "నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరి" అనుకుంటూ, వారే భక్తులకు దాసులుగా ఎలా వెంట నుండి నడిపిస్తారో చూద్దాం!

జగద్గురువు శ్రీకృష్ణుడు కురుక్షేత్ర యుద్ధం ఆరంభమవుతుండగా తన వద్దకు వచ్చిన దుర్యోధనునికి, అర్జునునికి ఇద్దరికీ సమానమైన అవకాశాన్ని-అనుగ్రహాన్ని కురిపించాడు. తన నుంచి, తమ తమ సైన్యాల వైపు యుద్ధంలో సహాయం కోరవచ్చిన ఇద్దరికీ ఈ క్రింది వరాలలో ఏదో ఒకటి అనుగ్రహిస్తానని, ఎవరికి ఏది కావాలో కోరుకోమని అడిగాడు:

(1) తనతో సమానంగా యుద్ధం చేయగల 10,000 (పదివేల మంది) యదుసైన్యం - నా అంతటి పరాక్రమం కలవారు- కావాలా?

(2) నేనొక్కడినే, అస్త్రం పట్టను, యుద్ధం చేయను, కేవలం రథసారథిగా మాత్రమే ఉండడం కావాలా? అర్జునుడు 'కృష్ణుడు యుద్ధం చేయకపోయినా తన వద్దనే ఉండాలని (కృతజ్ఞతాపూర్వకమైన నిండు మనసుతో) కోరుకుంటే', దుర్యోధనుడు 'యుద్ధంలో యుద్ధం చెయ్యని కృష్ణుడి కన్నా, తన సైన్య బలాన్ని-బలగాన్ని ఇంకా ఎంతో బలపరిచే

యదుసైన్యం విజయాన్ని చేకూరుస్తుందని' భ్రమించాడు (ధర్మం కన్నా బలం ఎక్కువని)!! చివరికి ఏం జరిగింది?

మనం మనలోని దుర్యోధనునికి, రావణాసురునికి ప్రతీకలైన మన బలహీనతలకు, కుసంస్కారాలకు దాసులమౌతామా, లేక కృతజ్ఞత - ధర్మనిరతిలకు ప్రతీకలైన పాండవుల, శ్రీరాముల గుణాలను పెంపొందించుకునే ప్రయత్నం చేస్తామా? ఏది కావాలి? అని నిలదీసి అడుగుతున్న మాస్టారు, సార్ల **వాక్యాలతోను**, ఏ గుణాలు ప్రకోపిస్తే వారు ఏ విధంగా respond అవుతారో కళ్ళకు కట్టే **సన్నివేశాలతో** సంభరితమైనదీ సంపుటి.

ఈ క్రింది వాక్యాలు ధ్యానయోగసర్వస్వం గ్రంధంలో శ్రీ భరద్వాజమాస్టర్ గారు చెప్పినవి:

"**ప్రయాణం**": ఉపాసనంటే ధ్యేయ వస్తువైన సద్గురునిపై (దైవంపై) కృతజ్ఞతతో ధ్యాసను నిరంతరం నిలుపుకోవడం. నిరంతరం నిలుపుకుంటే ధర్మాచరణ నుండి వైదొలగడు, తానే ధ్యేయ వస్తువవుతాడు.

"**ఆవశ్యకత**": ఈ అఖండ విశ్వంలో అన్ని, అందరూ ప్రాణశక్తి తరంగ సముదాయ రూపాలే గనుక, చైతన్య కక్షలే గనుక, "నా" లో ఇక్కడ ఈ ప్రాణ

చైతన్య కేంద్రంలో జరిగే ఈ సాధన (ప్రయాణం) తప్పక అన్ని జీవులపై ప్రభావం కలదిగా ఉంటుందని "నేను" అనుక్షణం గుర్తుంచుకొని నడచుకోగలుగుదును !

**"ప్రమాదాలు"**: (ఈ ప్రయాణంలో) ఒక సాధనాంశానికీ మరో సాధనాంశానికీ మధ్య గడిచే కొద్ది క్షణాలలో కలిగే భావవికారాలు అంతకుముందు జరిపిన సాధనాంశ ఫలితాన్ని తారుమారు చేసి, చేసే (చేయబోయే) సాధనలో 9/10 వంతులు నిష్ఫలమైయ్యేలా చేయగలదు!

"సౌశీల్యాన్ని సాధించుకున్నాకనే సరియైన ధ్యానానికి మనిషి అర్హుడు కాగలడు." "రోజంతా అవరోధాలతో మనసును, హృదయాన్ని నింపుకుంటూ రోజకు కొద్ది నిమిషాలు మాత్రమే వాటిని శుద్ధిచేసుకో చూస్తే అది సాధ్యపడేదేనా?"

"పునాది లేని భవనం" **(శ్రీమతి వసుంధర వ్రాసిన మాస్టారి చరిత్ర-పేజి 129):**
మాస్టారి సూక్తి: "రాగ ద్వేషాలను జయిస్తే కాని ఆధ్యాత్మికంగా పురోభివృద్ధి కలగదు. కేవలం కూర్చొని నెలల తరబడి ధ్యానం చేసినా వీటిని జయించలేకపోతే, ఆ సాధనంతా పునాదిలేని భవనమే అవుతుంది!

ఎంతకాలం సాధన చేసినా చివరికి మనము పునాది లేని భవనం వలె పడిపోవాల్సిందే" .

**మన నడక ఎలా సాగుతోంది ? (ఆడియో) :**

"ఎన్నో జన్మల పుణ్యఫలం వల్ల మానవ శరీరం వస్తుంది. ఇంకా ఎంతో పుణ్యం ఉంటే పురుషజన్మ వస్తుందని, ఇంకా ఎన్నో జన్మల పుణ్యఫలం వల్ల సద్గురువు దొరుకుతారని చెప్పారు". ఆ విధంగా సార్ వద్దకు చేరిన ఇద్దరి వ్యక్తుల ఉదాహరణ గమనించడం వలన సద్గురు మననుండి ఆశించేది, మన ప్రవర్తనను బట్టి వారి ప్రతిస్పందన ఎలా ఉంటుందో తెలుసుకుందాం!

1. ఒక వ్యక్తి చేసిన పనిని గురించి సార్ ఇలా అన్నారు : "సొంత బిడ్డలాగా చూసుకుంటే తప్పుడుపని చేసి కడుపుకోత పెట్టాడు. అతనికి పుట్టగతులు ఈ world లో ఎక్కడా ఉండవు" - *ప్రసాద్ (బెంగుళూరు) డైరీ 18/09/2004)*
2. మరొక వ్యక్తి ధర్మనిరతి గురించి చెప్పి, సార్ ఇలా అన్నారు **"ఆ వ్యక్తి కాళ్లు కడిగి నీళ్లు తాగినా నాకు పాపం పోదు"** - *సాయిశివ డైరీ 23/10/2004*

శ్రీ సాయి సన్నిధి గ్రంథంలోని "యశ్వంత్ జనార్ధన్ గల్వంకర్" అధ్యాయం అంతా సార్ యొక్క పై వాక్యాలకు వివరణ. శ్రీసాయినాథ ప్రభోదామృతము

(64,65,69,86), శ్రీ పాకలపాటి గురువుగారి చరిత్రలో (100, 104,105) కృతజ్ఞత, ధర్మనిరతి లోపిస్తే మనం సద్గురువుకు కలిగించే బాధ, ఆయన నుండి ఎలా దూరం అవుతామో హెచ్చరించిన వాక్యాలను ఒకసారి శ్రద్ధతో అవగాహన చేసుకునే ప్రయత్నం చేద్దాం!

**"లౌకికజీవితం - ఆధ్యాత్మికజీవితం" స్పీచ్లో మాస్టారు చెబుతారు (ఆడియో):**

(1) "భగవద్గీతలో ఏమంటున్నారంటే తపస్సు చేయడం అనేది దేవతలు చేశారు, మనుషులు చేశారు, రాక్షసులు చేశారు. ముగ్గురికి ఈశ్వర సాక్షాత్కారం అయింది, కానీ ఫలితం ఏమైంది?...... సత్వగుణం అలవర్చుకొని తపస్సు చేసిన వారు మాత్రమే సరైన ఫలితం పొందుతారు. తక్కినవారు ఈశ్వర సాక్షాత్కారం పొంది కూడా ఏమి పొందని వాళ్లు అయ్యారు!!"; (2) "ఎవడు జీవితంలో ధర్మాన్ని ఏ విషయంలో ఇప్పుడు తప్పుతున్నాడో, వచ్చే జన్మలో ఆ భాగం జీవితంలో నాశనమైపోతుంది" (3) "మానవుడు అన్ని జీవుల పట్ల, ఎట్లా వ్యవహరించుకోవాలో ఆ రకంగా వ్యవహరించాలి"

"మన ధర్మము - కర్తవ్యము" **స్పీచ్ లో మాస్టారు:** (1) "మనం తింటున్నటువంటి ఆహారం ఎన్ని జీవుల కష్టం అందులో కలిసి ఉందో ఒక్కసారి ఆలోచించండి. ఒక ముద్ద నోట్లోకి వెళ్లాలంటే ప్రకృతి ఎంత, ఎంత, చేయవలసి ఉంటుందో ఆలోచించండి. అలా అయినప్పుడు దానికి సరిపడ్డట్లుగా కొంత అయినా మనం చేయగలిగేట్లుగా ఉండాలి. అంటే మనకున్న విరామ సమయం కొంత, మనకున్న ఆలోచనా శక్తి కొంత, మనకున్న ఆర్థికబలం కొంత, మనకున్న శారీరకబలం కొంత, వీటిని కొద్దిభాగం అయినా దానికోసం వినియోగించడం ఏదైనా చేస్తున్నామా? చేయటం విధిగా నేర్చుకోవాలి. అట్లా కాని వాడల్లా "దొంగ" అని భగవద్గీత స్పష్టంగా చెప్పింది" (2) "శ్రీకృష్ణుడు చెప్పిన వేదాంతం ఎట్లాంటిది, అంటే సృష్టి మొత్తం ప్రతి జీవి అన్ని జీవులకు ఉపయోగపడే విధంగా నిర్మించబడి ఉంది. వీటికి సహకరించడం కోసం బ్రతికితే నీవు ఒక మనిషివి, లేకపోతే నీవు "పాపం" చేసిన వాడివి అవుతున్నావు. ఎవరినో కొడితేనో, తిడితేనో, చంపితేనో, ద్రోహంచేస్తేనో, కాదు పాపం అంటే! అన్ని జీవులు విపరీతంగా కష్టపడి సమిష్టిగా మనకు అందజేస్తున్న వాటిని, ఏ జీవికి ఏ విధంగానూ

పనికిరాని విధంగా మన సమయమంతా వినియోగించి మనం తింటున్నామే, దీనికీ ఇన్ని జీవులకూ ఋణపడాల్సి వస్తుంది! మీరు ఇంక తలకిందులుగా తపస్సు చేసినా, ఎన్ని శాస్త్రాలు అయినా చదవండి, ఎన్ని రుద్రాభిషేకాలు అయినా చేయండి, ఎన్ని కల్పాలు తిరిగినా మనం ఆ జీవుల రూపాలలో వచ్చి, అప్పుడు ఆ జీవుల రూపాలలో ఉన్నవాటికి మనం సేవ చేసినా కానీ మనకు తరింపు రాదు".

- సాయి శివ

## ఓం శ్రీ సాయిరాం

## సాయి శివ డైరీ నుండి సార్ సన్నిధి

### మనకేం కావలి ? (ఆడియో)

23-09-2005: ఆదివారం మధ్యాహ్నం సార్ మాటల సందర్భంలో "నాకు ఎవరో తెల్ల కాగితాలు చాలా ఇచ్చి దేనికైనా ఉపయోగించండి అన్నారు. టేబుల్ మీద పెట్టాను. ఎన్నో రోజుల నుంచి వాటిని వాడడం లేదు (స్వామి D. నాగేశ్వరావు గారికి ఇచ్చిన అనుభవం అంతకు మునుపే చెప్పారు. అందువల్ల అవి వాడాలంటే భయం వేస్తోందని). ఇంతలో వేణుగోపాల్ గారు ఇచ్చిన నోట్ బుక్ లోనుండి పేపర్లు ప్రతి దానికి చింపి వాడతాను.

చించి చించి మొత్తం అయిపోయాయి” అన్నారు. అప్పుడు వేణుగారు ఒక డైరిలో మొదట కొద్ది పేజిలలో నరసింహమోహతా చరిత్ర వ్రాసినది సార్ కి చూపించారు. సార్ “నాకు ఈ డైరి ఇచ్చేయ్! నీకు నా వద్ద ఉన్న ఇంకొక ఖాళీ డైరీ (అదే సాయిబాబా అట్ట వున్న డైరీ) ఇస్తాను” అన్నారు. వేణుగారు “ఇంకొకటి ఇవ్వకర్లేదు సార్! నా దగ్గర ఇంకా చాలా ఉన్నాయి” అన్నారు. అప్పుడు సార్ పై విషయాలు చెప్పి సరేలే అని ఆనందంగా తీసుకున్నారు.

ఈ రోజు సాయంత్రం శ్రీ సార్ “నాకు ఏమీ అక్కర్లేదు అన్నారు” (అది ఏ సందర్భంలోనో గుర్తులేదు). వేణు గారు “మాకు కావాలి అన్నారు”. “ఏం కావాలి?” అని అడిగారు సార్. “ఏది అడిగితే అది ఇస్తారా?” అన్నారు వేణుగారు. “ఆ! ఇస్తాను, అడుగు” అన్నారు శ్రీ సార్. “గురు కృప కావాలి సార్” అని అడిగారు వేణు. సార్ “అది అలా అడిగితే వచ్చేది కాదు!! అన్నారు.” “మీరే కదా! ఏది అడిగినా ఇస్తాను.” అన్నారు అని వేణుగారు అంటే “అంగట్లో నువ్వు అడిగింది ఇస్తా అంటే, ఊరికే ఇస్తాననా? డబ్బులు ఇస్తే ఇస్తానని”. అలాగే గురుకృప కావాలంటే స్వామి నాగేశ్వరరావుకు కలలో చెప్పారు: నేను కలలో సత్సంగంలో చెబుతున్నానట. “**మన జీవిత విధానం సరైనదిగా ఉండాలి - గురుకృప పొందడానికి**” అంటూ ఎంత

పర్ఫెక్ట్ గా ఉండాలో, ఆ పర్ఫెక్షన్ స్వామి ఎలా పెంచుతారో చెప్పారు. అంతా అయిపోయాక "నీకు వస్తుందిలే వేణు" అని assurance ఇచ్చారు.

రాత్రి ఏడు గంటల తర్వాత సార్ ధ్యానం చేసుకుని బయటకు వచ్చి, వరండాలో రేకుతలుపు ప్రక్కన చాప మీద కూర్చుని మాట్లాడుతున్నారు. వేణుగారు, ప్రసాదు భోజనం చేస్తున్నారు. నాది అంతకు కొద్దిముందే పూర్తయింది. ఒక్కడినే సార్ వద్ద కూర్చున్నాను. సార్ "గురుస్తుతి తప్పక చేయాలనీ, elobarate గా కాకపోయినా brief గా అసలు ఆయన మనకు ఏం చేశారో స్మరించాలనీ" చెప్పారు. "కొంతమంది ఆయన నాకు ఏం చేయలేదు సార్! అంటారు. ఈ పాటి తెలివితేటలూ, ఆరోగ్యం ఇచ్చింది ఆయనే!" అంటూ చెప్పారు. తరువాత వేణుగారు రాగానే "దేవుడు నీకేం చేశాడు?" అని అడిగారు. వెంటనే **"అంతా చేసింది, ఇచ్చింది ఆయనే కదా సార్!"** అన్నారు వేణు. సార్ **"అది ఒక్కటి చాలు. ఇది హృదయపూర్వకంగా ఉంటే ఇంకేమీ కోరనక్కర లేదు!** సాయంత్రం ఏదో కావాలన్నావు (గురుకృప)? అన్నారు. (నవ్వుతూ !)

**<u>గుర్తింపు - కృతజ్ఞత (ఆడియో) :</u>**

29-09-2004: ఒక వ్యక్తికి మొదట్లో ఏ ఉద్యోగం లేక ఇంట్లో ఇబ్బందిగా ఉంటే, ఆయన "సార్! నేను ఎక్కడికైనా పోతాను. వీళ్లందరినీ నేను ఎక్కడ

చాకగాలను?” అంటే, మాష్టరు “ఛ! ఛ! నిన్ను కని పెంచిన తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత నీది”. అనగా ఆ వ్యక్తి “సార్, నేనేం చేయగలను? ఏం చేయలేను” అంటే, మాస్టర్ “సరే నావద్ద ఉండు. నీ తిండి ఖర్చు అయినా వారికి తగ్గుతుంది. నెమ్మదిగా ఉద్యోగం చూసుకుందువుగాని” అని తనవద్ద ఉంచుకున్నారు. పుస్తకాలు మాస్టర్ డిక్టేట్ చేస్తుంటే రాయడం, ఇట్లా ఉన్నారు. మందిరం వారికి “ఏదో ఒక పోస్ట్ ఇప్పించమని చెప్తే” వారు కమిటీ మీటింగ్ పెట్టి, చివరకు గిన్నెలు తోమే పోస్ట్ ఇచ్చారు. నెమ్మదిగా కొన్నాళ్లకు పైకి వచ్చారు. ఇవి శ్రీ సార్ చెప్పి, “మాస్టారుపై ఆ వ్యక్తికి కృతజ్ఞత అంటూ ఉండి ఉంటే సత్సంగంలో మొదట తన ఈ విషయం చెప్పి ఉండును. అది కాక ఏవేవో చెప్పాడు. మీ అందరికీ అసలు ఆయనెవరో తెలియదు, కాబట్టి అది చెప్పాలి” అన్నారు.

22-09-2004: సార్ ఒకరోజు సాయంత్రం బ్రహ్మంగారిమఠంలో సత్సంగం ప్రారంభించే ముందు రాజగోపాల్ అయ్యవారు ఇవాళకూడా రాలేదే! కూతురు వచ్చిందని మానేశారు. ఆయన ఇంతకుముందు మనిషి సహాయం లేకుండా లేవలేకుండా ఉన్నది, ఇప్పుడు ఆయనంతట ఆయనే లేవగలుగుతున్నారు.  అది ఇలా రోజూ సత్సంగానికి వస్తున్నందుకు స్వామే చేశారని గుర్తించడు. సవాలక్షా ఆలోచించి వాటి వేటివల్లనో అనుకుంటారు

కానీ, అరే! ఇంతకుముందు లెవలేనిది, స్వామి ఇప్పుడు ఇలా చేశారుకదా! అని గమనించి కృతజ్ఞతగా రారు" అన్నారు.

అలా చెప్పడం ద్వారా సార్ ఎన్నో విషయాల్లో మాకు స్వామి, సార్ చేస్తున్నది గుర్తించమని, ఆయన కృప, సంకల్పం వల్లనే అలా జరుగుతున్నదని తెలియపరిచారు.

## ధర్మనిరతి - గురుకృప /గురు సేవ (ఆడియో)

సార్ వేణుగోపాల్ గారి ఇల్లు దగ్గరుండి కట్టించడమే కాక, వారు కూడా శారీరక శ్రమ చేయడం గూర్చి సార్ ఇలా అన్నారు: "వేణుగోపాల్ అంత ధర్మబద్ధంగా ఉంటాడు. **ప్రాణానికి కూడా లెక్కచేయక ధర్మం పాటించాడు**. అందువల్లనే అతని ఇల్లు కట్టడానికి నేను ఇటుకలు మోసాను" అన్నారు. అలానే సార్ వేణుగోపాల్ గారి ఇంటిని అద్దకు వచ్చిన వాళ్ళందరి portions ల గొడవలు డీల్ చేయడం, కరెంటు బిల్లులు, అన్నీ తను ఎంతో సమయం కేటాయించి చేసేవారు.

వేణుగోపాల్ గారి ఇల్లు కట్టిస్తున్నప్పుడు అక్కడ బాత్రూం నీళ్లు (డ్రైనేజీ) పోవడానికి ఒక టాంకు లాంటిది కట్టించాలని బావికి ఏడడుగుల అవతల గొయ్యి త్రవ్వమని, అక్కడ కొన్ని ఒరలు దించి మూతవేస్తే నీళ్లు అక్కడకు పోతాయని పని వారికి చెప్పారు. కానీ ఎన్నిమార్లు చెప్పినా వారు గొయ్యి

తవ్వడం లేదు. కారణమేమంటే చివరకు మెల్లగా చెప్పారు: అక్కడ త్రవ్వడానికి వాసన వస్తోందని. సార్ "అది ముందే చెప్పచ్చుగా" అని ఒక ఎర్రలాగు (నిక్కరు) వేసుకుని, బురదలో దిగి పారతో సారే గొయ్యి త్రవ్వేసి, వాళ్లను ఒరలు దించమన్నారు. సార్ ఆ పని చేస్తుండగా నేను వెళ్లి "సార్ నేను త్రవ్వుతాను" అంటే "వద్దు, నీకు పారపని కాదు. రాసేపని ఇస్తాను." అని చెయ్యనివ్వలేదు.

23/10/04 విజయదశమి రాత్రి: "రాజై ఉండి బిచ్చగాని దుస్తులు ధరించేవాడే మంచివాడు": వేణుగోపాల్ కాళ్లు కడిగి నీళ్ళు త్రాగినా నాకు పాపం పోదు. అతని "ధర్మ నిరతి" ఒక వర్కర్ కాలు చితికి పోతే ATM కార్డు తీసి ఇచ్చాడు. భార్య కారు కొనమన్నా కొనకపోవడం - ఆటోకి వెళ్ల మనటం; కొడుకులు స్కూటర్ కొనమన్నా - సైకిలు ఇవ్వడం; ఉదయం టిఫిన్ చెయ్యనివ్వకుండటం. వేణు ఇల్లు కట్టేటప్పుడు ఒక కూలివాని లాగా నేను కూడా కట్టడం, అతనికి కాకపోతే కార్లలో (cars లో) వచ్చే ముండా కొడుకుల కోసమా? Time Spend చేసేది? "Don't care for the world. Go ahead as your Will says" అన్నారు శ్రీ సార్.

**ధర్మనిరతి : "రాజై ఉండి బిచ్చగాని దుస్తులు ధరించే వాడే..."**

23-10-2004: ఢిల్లీ ఔరంగజేబు చక్రవర్తి కుచ్చుటోపి కుట్టి తన తిండిని

సంపాదించుకున్నాడు - కార్మికుడిగా! తక్కినదంతా ప్రజల సొమ్ము (అని తనకు వాడేవారు కాదు). వెంకటాచలం రైల్వేస్టేషన్లో టిక్కెట్లు ఇచ్చే అతను రెండు కిరోసిన్ లాంతర్లు పెట్టుకునేవాడు. ఒక లాంతరు గవర్నమెంట్ వారిది. రెండవది అతని సొంతది. టికెట్ ఇచ్చేటప్పుడు మాత్రమే గవర్నమెంట్ వారిది వాడేవాడు. తక్కినప్పుడు తన లాంతరు పెట్టుకుని చదువుకుంటాడు. అడుక్కునే వారికి ఒక రూపాయి ఇవ్వడం కాదు. అది ఆ పూటకే ! అలా కాక అతని కష్ట పరిస్థితి ఏమిటో, అతని పేదరికానికి కారణం కనుక్కుని దానిని తొలగించి, అతనికి జీవనోపాధి కలిగించాలి. అతను ఇంకెక్కడా చేయించకుండా ఉండేటట్లు చేసినట్లవుతుంది. స్వామి మందిరంలో మూడు గంటలకు ఒకడు 'టీ' తీసుకొచ్చి అమ్ముతాడు, గుడి చుట్టూ తిరుగుతూ! వాడు అసలైన కార్మికుడు. ఎవరి దగ్గరా చేయిచాపకుండా కష్టంతో బ్రతుకుతున్నాడు. వాడు మూడు గంటలకు అలా చేయాలంటే రెండు గంటలకే లేచి 'టీ' పెట్టుకుని రావాలి.

"రాజై ఉండి బిచ్చగాని దుస్తులు ధరించే వాడే..." అన్న దానికి మాష్టారు ఉదాహరణ అంటూ సార్ చెప్పడం కొనసాగించారు: "ఆయన వేషం వేయడం కాదు, చద్దన్నం తినేవారు. ఇస్త్రీ లేని బట్టలు వేసుకునే వారు, అమ్మగారు రానంత కాలం. ప్యాసింజర్ ట్రైన్ కే వెళ్లేవారు. అయితే

అవసరమైన చోట ఖర్చు చేసేవారు. బుక్ రివ్యూ ఉండే పత్రిక 8 రూపాయలతో కొని ఒక్క నిమిషం చూసి, పిల్లలకి అట్ట వేసుకోమని నాకు ఇచ్చేవారు". స్వామి వద్ద మేలుపొంది ఎవరైనా తగు విధమైన కృతజ్ఞత భావం కలిగి స్వామిని దర్శిస్తుండడం, పారాయణ మొ||వి చేయకుంటే - సార్ మళ్లీ మళ్లీ హెచ్చరించేవారు. కృతజ్ఞతా భావం లోపిస్తే మళ్లీ మళ్లీ నష్టపోకుండా సార్ వాళ్ళ కోసమై తపన పడేవారు. అలా కృతజ్ఞతాభావం లోపించడం వలన నష్టపోయిన వారి సంఘటనలు సార్ కు తెలిసినవి వివరించేవారు. మరీ వినకుంటే వదిలేసేవారు.

**<u>శ్రీగురునికి కృతజ్ఞత తెలిపే విధం (ఆడియో)</u>: నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరి**

ఒకళ్ళు నెల్లూరులో ఉండే వాళ్ళ అబ్బాయికి ఆరోగ్యం బాగుండకపోతే (లేవలేడు, అవయవాలు స్వాధీనంలో ఉండవు) గొలగమూడిలో వుండి స్వామిని సేవించుకొనే అవకాశం కల్పించారు. సాయిమాస్టర్ నిలయంలో వాళ్లకు ఎన్నో వసతులు సమకూర్చడమే కాక, అతని కొరకు మెట్ల వద్ద జారుడుబల్ల లో వాలుగా సిమెంట్ తో ర్యాంపు కట్టించారు శ్రీ సార్. అతని wheel-chair easy గా move అవ్వటానికి. అక్కడికి వచ్చే ఎందరికో ఎంతో శ్రమతో తో ఏర్పాట్లు చేయడం, ప్రసాదు, శివరత్నం మొ||లగు వారికి వారు పని ఒత్తిడి లో ఉంటే వంట చేయడం, అంట్లు తోమడం కూడా సార్


కి సర్వసాధారణం. సార్ తన కృతజ్ఞతలు స్వామికి వ్యక్తపరచడంలో అనుక్షణం, ప్రతి దినం ఏ విధంగా చేశారు రాబోయే మరొక శీర్షిక “నీ భక్తులు దాసుని కరుణించుము శ్రీహరి” లో వివరంగా స్మరించుకుందాం!


2004 సం|| లో వేణుగోపాల్ గారి ఇంటి వద్దవారు వేస్ట్ వాటర్ వదలడం వల్ల పక్కింటి వారికీ, ఆ ఇంటి వారికీ వాసన వస్తోంది అని complaints రాగా, దానికి పరిష్కారంగా వేణుగోపాల్ గారు - ఇంకొందరూ ఆలోచించి నెల్లూరు నుంచి మున్సిపల్ ట్యాంక్ (ట్రాక్టర్) తెప్పించి ఏదో చేయ్యాలని ప్లాన్ చేసి సార్ కి చెబితే, సార్ “అది అయ్యే పనేనా? వాళ్ళు అప్లికేషన్ పెట్టమని, అదని, ఇదని, తిప్పుతారు; నువ్వు ఆ ట్రాక్టర్ను ఎక్కడ పట్టుకుంటావ్?” అంటూ ఆ ప్రదేశానికి వెళ్ళి, నీళ్లు ఆనుకొని ఉన్న గోడకు బొక్క కొట్టించి, సార్ పార తీసుకొని గబగబా మట్టి త్రవ్వి, నీళ్లను ఇవతలకు మళ్లించి - అక్కడ ఒక tank ఎలా కట్టాలో చెప్పి, మట్టి త్రవ్వి ప్రక్కకి పోసి, గుంట చేయమని చెప్పి - ఈలోపు మాతో “మనం ఇటుకలు తెద్దామని” ఇటుకలు వేయించి, సార్ ఈ లోపే సిమెంట్ బస్తా యుగంధర్ గారి ఇంటి నుంచి సైకిల్ పై వేసుకొని తీసుకువచ్చి, వెంకటేశ్వర్లు చేత tank కట్టించారు.

**కృతఘ్నత :**


04-10-2004: ఉదయం రంగు డబ్బాలు బయటకు తీయాలని స్టోర్ రూమ్ లో జాగ్రత్తగా కొన్ని సర్దమని చెప్పారు. రంగు డబ్బాలు బయటకు తీశాక సార్ ఏవి కావాలో చూస్తూ గొంతుకు కూర్చుని మాట్లాడటం మొదలు పెట్టారు. అన్నయ్యతో "కాలు జారితే ఏమవుతుంది" అని "మనం పడటమే గాక ముందు వాడి మీద పడితే వాడికీ దెబ్బ తగులుతుంది. కాలో, చెయ్యో విరుగుతుంది. మిద్దె మీద నుండో, మెట్ల మీద నుండో కాలు జారి పడితే ఒకవేళ క్రింద చిన్నపిల్లలు ఉంటే వారి మీద పడితే వాడు చచ్చిపోతాడు. మనం పడ్డమే గాక, వాడి ప్రాణాలు తీసిన వారమవుతాము. అయ్యో! నేను కావాలనుకొని చేయలేదే అంటే లాభం ఉండదు. ఒకతను అలా చేయటం వల్ల నేను పడుతున్నాను. మా వాళ్ళు ముందునుండీ చెబుతూనే ఉంది. సరేలే! ఇది ఒక పాఠం. అలా అతను అవటానికి కారణం ఏంటో తెలుసా? అని నాలుకను చాచి వేలుతో చూపిస్తూ, దీనివల్ల! కేవలం నాలుక వల్లే!! నేను మొదటి నుండీ హెచ్చరిస్తూనే ఉన్నాను, కానీ ఏం ప్రయోజనం? డైరెక్ట్ గా చెప్పలా? డైరెక్టుగా చెప్పకూడదు. డైరెక్ట్ గా చెబితే- నేను చెప్పానని చెప్పి అసలు తిండి మానేస్తే? విచక్షణా జ్ఞానం ఉంది కనుక దానిని వినియోగించి అర్థం చేసుకోవాలి. అరే! మనం చేసే పని ఎంత? దానికి తగిన తిండి ఎంత? అని దానికి తగ్గట్టు తినాలి. కూర, దానికి తాలింపు, సాంబారు,...


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



తినేవాడు. బాగా దెంగితిని కళ్ళుపొరలు కమ్మి, అరే ఇలాంటి పని ఇక్కడ చేయొచ్చా? చేయకూడదా? అనే విచక్షణలేకుండా- అమ్మాయిని తెచ్చుకున్నాడు. భరద్వాజ మాస్టారు సర్వసాక్షి కనుక, నన్ను సరిగ్గా ఆ సమయానికి పంపించి, బైనాక్యులర్స్ తో చూపించినట్లు డైరెక్టుగా పట్టించారు. అతను తిన్న సొమ్ము కూడా అప్పు చేసింది. **బ్రహ్మచారులు రుచిని చంపాలి**. బ్రహ్మచారి ఎంత తినాలి అనేది పట్టించుకోకుండా లోడు లాగించి కాలుజారాడు.


స్టోర్ రూమ్ లో కనిపించిన మూడు రెగ్యులేటర్లు చూపిస్తూ-, ఫ్యాన్ బిగించిన వాడు రెగ్యులేటర్లు బిగించాలని తెలియదా? ఒకొక్కటి వంద రూపాయలు. కరెంటు పని చేస్తానని ఒప్పుకున్నవాడు. క్షుణ్ణంగా చేయక సగం సగం చేశాడు. నేను బిగించాడా లేదా అని అతని వెనక్కాలే తిరుగుతూ చూసేదా? నాకేం పనిలే? నేను చూసేటట్లయితే అదేదో నేనే చేసుకోనా? అందుకే బాబా ఊరికే చెప్పలా! "**ఏ పని చేయడానికి అంగీకరిస్తావో అది క్షుణ్ణంగా చెయ్యి. లేకుంటే ఒప్పుకోకు**" అన్నారు. "అలాగే వైర్ అవసరమయితే, ఎంత కావాలో అంత కాక ఒక పెద్ద బండిల్ తెచ్చేసేది. అతని డబ్బులు కాదుగా! నా డబ్బులు. ఇలాంటివన్నీ చూసి, చూసే భరద్వాజగారు వీడు ఇక్కడ ఉండడానికి పనికిరాడని తరిమేశారు.

నా సొంత డబ్బులు 27,000 Rs ఇవ్వాలి అతను. అది భక్తులు ఇచ్చిన డబ్బులలోంచి కాదు ఇస్త. నా సొంతవి ఇచ్చాను. అలాగే సైకిల్ కి ఆయిల్ డబ్బా కావలసి వస్తే నన్ను అడగకూడదూ? నా దగ్గర ఒక డబ్బా ఉంది కదా! అతను ఇంకోటి కొనేశాడు. ఒక్క రూపాయే కావచ్చు. ఎవరి సొమ్ము? అతనిది కాదు. నాది - భగవంతుడిది. దానిని నీ ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయకూడదు. రెగ్యులేటర్లు అవి ఇప్పుడు చూడకపోతే అలాగే పాడైయ్యేవరకూ ఉండేవి. ఏ వస్తువూ పారేయకూడదు. ఒక పేపర్ పడేస్తే, భరద్వాజ మాస్టారు ఒక గంట క్లాస్ తీసుకున్నారు. పేపర్ ఫ్యాక్టరీ పెట్టడానికి ఎంత ఖర్చవుతుంది. ఎంత కృషి ఉంటే ఆ పేపర్ వస్తుంది? అందుకే ఇప్పుడు మనం పోస్ట్ చేయడానికి కట్టే దారం, మా వాళ్లు ఇడ్లీ తెప్పించుకుంటే ఆ పొట్లానికి కట్టినది తీసి ఒక బండిల్ కు చుట్టి పెట్టింది" అన్నారు.

**కృతఘ్నత కు మూల్యం:**

7 అక్టోబరు 2004: ఈ రోజు ఆదివారం మధ్యాహ్న ఆరతి అయ్యాక సార్ "స్వామీ సర్వసమర్ధుడా? కాదా?" అని అడిగారు. ఎవరం మాట్లాడలేదు. సార్ "చెప్పండి, స్వామి సర్వసమర్ధుడా?, కాదా?" అంటే, తాత (అప్పట్లో సాయి మాస్టర్ నిలయంలో ఒక తాత ఉండేవారు) 'సమర్ధుడు అంటే ఎందుకు అని అడుగుతారని ఎవరూ చెప్పట్లేదు' అనగా సార్ "ఎందుకు




అనేం అడగను. అవునా? కాదా? Yes or No? చెప్పండి. బెంగుళూరు వాళ్లు చెప్పండి" అంటూ నా వైపు చూశారు. నేను ఏం మాట్లాడలేదు. సార్ అడిగిన విధానం భయమేసింది. అన్నయ్య (సాయి సుబ్రహ్మణ్యం) మొత్తానికి 'సమర్ధుడే' అన్నాడు.

సార్ వెంటనే "అయితే మాత్రం ఎంతమంది స్వామికి దూరమవలేదు? ఎనిమిది మంది నాకు తెలిసి అయ్యారు. పేర్లు చెబితే బాగుండదు. ఆయన సర్వ సమర్థుడు అయి కూడా మరి వాళ్ళు ఎందుకు దూరమయ్యారు? ఆయనేం చేయడు; హోల్డర్(holder) అలాగే ఉంటుంది. మనం బల్బు లూజుగా పెడితే వెలుగుతుందా? కరెక్ట్ (correct) గా పెట్టాల్సింది మనమే! లేకుంటే షాక్ కొట్టినా కొడుతుంది. అలాగే స్వామి ఏం చేయడు. మనం చేసుకున్న దాన్ని బట్టే" అన్నారు. వెంటనే అయితే ఇంకెందుకు అన్నట్లు నిస్పృహ వచ్చింది. సార్ వెంటనే "అయితే అలాఅని నిస్పృహ చెందనక్కర్లేదు. విశ్వాసంతో మనం చేస్తే ఆయన రక్షణ ఉంటుంది. ఏకలవ్యుడు దానికి ఉదాహరణ. మట్టి విగ్రహం అన్న భావన లేక పూర్తి విశ్వాసంతో ఉన్నాడు. కాబట్టి శబ్దవేది మంత్రసహితంగా నేర్చుకున్నాడు. అంతటా వున్న భగవంతుడే అతని విశ్వాసానికి తృప్తి చెంది

మట్టి విగ్రహం నుండి మంత్రం మూడుసార్లు చెబుతాడు. కుక్కకు ఒకే చోట తొమ్మిది బాణాలు వేస్తాడు. అర్జునుడికి కూడా అది చేతకాదు!

## శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

గొలగమూడి

30-04-2004

పూజ్య రవికుమార్ గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. యాంత్రికము లాంఛన ప్రాయము గానీ పూజ చేయడం వివరించమన్నారు. మీరు పూజ ఎలా చేస్తారో నాకు తెలియదు. నేను ఈ క్రింది విధంగా చేస్తాను.

1. మనస్పూర్తిగా పరమాత్మ యొక్క నిజస్థితిని స్మరించడం. నా యొక్క దౌర్భాగ్యపు స్థితిని చెప్పుకొని, నా ఆత్మస్థుడైన నీకు నాకేమి ఇవ్వాలో తెలియదా ప్రభూ- పరమ కారుణ్యమూర్తి ఐన తమరు తమ దివ్య కరావలంబనమొసంగ నన్ను మీకు ప్రీతి పూర్వకముగా మీ పంచశీల సూత్రాన్ని ఆచరించేటట్లు చేయమని అర్థిస్తాను.

2. గణపతి పూజ:-

శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే.

సర్వ గణములకు (groups) అధిపతి అయిన వాడు. సర్వము తానే యైన విష్ణువునే ప్రార్థిస్తున్నాము. ఇది కూడ సద్గురు స్థితిని వర్ణించే శ్లోకమే.

సద్గురువు రెండు స్థితులలో ఉండగలడు. (1) నిర్గుణ నిరాకార స్థితి (2) సగుణ సాకార స్థితి - అప్పుడే గణములకు అధిపతిగా వ్యవహరిస్తారు.

3. షోడశోపచార పూజ:- వరుసగ అన్ని ఉపచారాలు చేస్తూ అంగపూజ దగ్గర కొస్తాము.

తీర్థపాదాయ నమః- పాదౌ పూజయామి - తులసమ్మ మొదలగు అనేక మందికి కాశి వంటి పుణ్య క్షేత్రాలను క్షణంలో దర్శింపచేసిన లీలలు స్మరించడం.

బలాయా నమః- జంఘే పూజయామి. ఎంతో బలవంతుడు - రోశిరెడ్డి కుమారుని మామిడికాయల బండి కొండచరియలో పడిపోతుంటే ఎద్దులు, బండి, మనిషికి దెబ్బ తగలకుండా పట్టుకున్న ఘనుడు. అలానే అన్ని నామాలకు సంబందించిన లీలలు స్మరించడం.

మితాశనాయ నమ: - ఉదరం పూజయామి అంటాము.

వారు ఒక్కొక్క రోజు రేఖ నిండా పోసిన గంజంతా త్రాగేసి వేళ్ళతో నాకేవారు. ఒక్కొక్క రోజు ఒకటి రెండు గుక్కలు త్రాగి మిగిలినదంతా గుండంలో గానీ, నేల మీద గానీ పోసేవారు. ఏ రోజు ఎంత మితమో వారికే

ఎరుక. నేనైతే రుచిగా ఉందని ఎంతైనా తినేస్తాను. నన్ను మితాశనుడిని చేయమని హృదయపూర్వకంగా ప్రార్థించడం.

తర్వాత సదాసత్స్వరూపం అనే స్తోత్రం చదువుతాను.

ఇందులో మొదటి శ్లోకం సదాసత్స్వరూపం చిదానంద కందం - ఎల్లప్పుడు నిర్గుణ నిరాకార రూపంలో ఆనందాన్ని అనుభవిస్తూ ఉంటావు.

ఆ తర్వాత లైను "జగత్ సంభవస్తాన సంహార హేతుం" - సగుణ రూపంలో సృష్టి, స్థితి, లయలను చేస్తున్నావు.

"స్వభక్తేచ్చయా మానుషం దర్శయంతం" భక్తులనుద్ధరించ భువిపై మనిషి రూపంలో అవతరించావు.

ఇచ్చట సద్గురుని నిజస్థితిని చెపుతున్నారు. సగుణ సాకారంలోను నిర్గుణ నిరాకారంలోను కూడా ఉండగలవాడే సద్గురువు.

శ్రీ భరద్వాజ మాస్టర్ చెప్పినట్లు ఇంటి గడపలో నున్న మనిషికి ఏ విధంగా ఇంటి బయట, ఇంటి లోపలా కూడా కనబడుతుందో, ఆ విధంగా సద్గురుడు అనుక్షణము రెండు స్థితులను అనుభవిస్తుంటారు. తర్వాత "భవద్వాంత విధ్వంస మార్తాండ మీడ్యం - మనోవాగతీతం". భవము అనగా ప్రారబ్ధ కర్మలను ధ్వంసం చేయుటకు సూర్యునితో సమానుడవు, ఒకప్పుడు నేను 15 రోజులనుండి రాత్రి పగలు నిద్ర ఆహారము లేకుండా బాధ

పడుతున్నాను. నేను శ్రీ స్వామి వారి దగ్గర కెళితే ఇంట్లో వాళ్ళయినా నిద్రపోతారని నేను శ్రీ స్వామి వారి దగ్గర కెళ్ళగానే ఎనిమిది గంటలు ఘాడంగా నిద్రపోయాను. అట్లా పదిహేను రోజులు నిద్రపోయాను. నా ప్రార్థన లేకుండానే నా బాధ తొలగించారు. సూర్య దేవుని ప్రసన్నం చేసుకోవాలంటే ఎంత కష్టం, ఎన్ని కఠోర నియమాలు పాటించాలి. గనుక సూర్యదేవుడు శ్రీ స్వామి వారితో సాటి కాగలడా?

తర్వాత శ్లోకం: “భవాంబోధి మగ్నార్ధితానాం జనానాం..”

ప్రారబ్దము అనే సముద్రము లో మునిగి పోవుచున్న జనుల నుద్ధరించి రక్షించుటకు అవతరించావు.

ఒక అతను కొద్ది రోజుల్లో చనిపోతాడని డాక్టర్లు తీర్మానించారు. అలాంటి వాడు, శ్రీ స్వామి వారి సన్నిధికి చేరగానే తిరిగి ఆరోగ్యవంతుడై ఉద్యోగంలో చేరాడు. పద్మ అనే ఆమెను డాక్టర్లు ఏమీ చేయలేకపోయారు. ఆమె స్వామి సన్నిధికి రాగానే తిరిగి ఆరోగ్యవంతురాలైనది. ఇలాంటి లీలలు స్మరించడం.

“సదానింబ వృక్షస్య మూలాధి వాసాత్..”

తనదంటూ ఒక స్థిరనివాసం లేక గ్రామ గ్రామం తిరిగి భక్తుల బాధలు బాపేవాడు, గాలి వానలకు, ఎండ గాడ్పులకు, అన్నాహారములకు ఎంతో నొచ్చేవారు. ఇలాంటి కఠిన దీక్షలు, కఠోర నియమ పాలన ఎందుకు

చేశారు. మమ్ములనుద్ధరించుటకే, సర్వలోక సంరక్షణ కొరకే గదా. వారు చూపిన ఈ నియమపాలన కొద్దిగానైనా ఆచరించక వారి కృపకై దేబిరించుట ధర్మమేనా?

“అనేకాశ్రుతా తర్క్య లీలా విలాసైః ---”

ఏటిలో నీరు ఎదురు పారించినావు. కఠిన శిలను వెన్నగా మార్చినావు, ఆకు ఆకుకు పూత, పిందెలు సృష్టించివావు.

ఇట్టి దివ్యలీలలు చేసియున్ సర్వమున్ భగవాన్ మాయయటంచు చాటినావు. సైగలతోడ బిక్షాన్న మర్ధించినావు, నీ సేవకునికెన్నో సేద్యపు పనులొనర్చినావు - శవములు మోసినావు. ఇట్టి సాధారణత్వ మేమెందైనా చూడగలమే! నీవు చూపిన సాధారణత్వ మిసుమంతయున్ లేక ఎన్ని జన్మలకైన నీ కృపపొంద సాధ్యమా ప్రభూ.

“శ్రీ స్వామీశ కృపానిదే ఆఖిల నృణాం---”

గురుదేవా! తమరు ఏకాంతంబున బ్రహ్మం బొక్కుచున్నారు. ఇది న్యాయమా ? కామ క్రోధ మద మచ్ఛరములు కాటు వేసెనయ్యా, ఘోరముగ కాటు వేసెనయ్యా. పిలచిన పలుకవు, ఉలకవు కోపమా మాపైన! నీ మాయయే గదా నీ మార్గమున అడ్డగించునది. నీ మాయ నుపసంహరించ మనస్సు రాదా ప్రభూ! సర్వ సమర్ధుడవని అనంత కరుణానిధివని కొండంత

బిరుదు వహించినావే, నీ బిరుదులేమాయే ప్రభూ – నీ విట్లు కాఠిన్యము వహించుటకు కారణమేమీ ప్రభూ.

నా పాపమే కారణమందువా? నే పాపిని, ఘోర పాపిని, గురు ద్రోహిని. నాకంటే పాపిలేడు. నీ కంటే పాప హరుడు లేడు. నను బ్రోచి కానవా ప్రభూ. ఇంద్రియలోలుడన్, జిహ్వాచాపల్య శీలుడన్, స్త్రీ లోలుడన్ నను బ్రోచి కావకున్న దిక్కెవ్వరో ప్రభూ.

నా చాపల్యంబులు బోద్రోలుకున్న నేనేమౌదునో ప్రభూ. కాలమంతయున్ వ్యర్థమాయె. కాటికి కాళ్ళు చాపితిన్. నీ కృప రాక, నీ దయలేక నేనే మౌదునో ప్రభూ. అనంత కరుణతో మీరు చూసిన కృపియంతయున్ అడవి గాచిన వెన్నెల జేసితిన్, బూడిద బోసిన పన్నీరు చేసితిన్. నను గాచి రక్షించుమా ప్రభూ. నా ప్రార్థన లేకయే నీ దివ్య సన్నిధి కీడ్చి నను దౌర్భాగ్యుని చేయుట ధర్మమా, ధర్మమూర్తే ? నా పిలుపే అందదా, నా ప్రార్థనయే వినపడదా! నా వాక్కు మలినమాయె, నా మనసు మలినమాయె. నా చేతల్ మలినమాయె. నా పిలుపేల వినబడవయ్య. నా ఆత్మస్తుడవై నా సర్వయోచనలూ ఎరుగుచున్న నీకు ప్రత్యేకముగా నే విన్నవించునదేమున్నది ప్రభూ! దయామయా ! కరుణతో ననుగావుమా ప్రభూ.

“శరత్ సుధాంసు ప్రతిమ ప్రకాశం .-”

మొదటినామం - “సర్వ సమర్ధ సద్గురు శ్రీ స్వామి నాథాయ నమః” - నీ భక్తుని ప్రాణముల్ గావ వృషభవాజంబునే ఫణముగా వొడ్డిన మహానుబావ. నీ భక్తుని ప్రాణముల్ గావ చెదలు రూపము దాల్చితివి శ్రీ సద్గురు రాయా! నీ ఆర్తుని కన్నీరు బాప, బుద్ధి కుశలత నొసంగిన బుద్ధావతార. అనంతకోటి భక్తులను గాచు నీ దయ నాపై చూపవే ప్రభూ. కోరను నిన్ను భోగభాగ్యముల్, సిరి సంపదల్ కోరను, నీ దివ్య కరావలంబున మొసంగి నన్ కరుణ గానవే ప్రభూ.

ఇదే విధంగా నామాలన్నీ నెమ్మదిగా చెప్పుతూ పోయేది. మధ్యలో ఏ నామానికి సంబందించిన లీలలు మనకు తోస్తే వాటిని మననం చేసేది. ఉదాహరణకు: “అరిషడ్వర్గ వినాశకాయ నమః” – నీ అంకిత భక్తులెందరికో మాట మాత్రముననే అరిషడ్వర్గములు తుడిచి పెట్టినానె - అల పోలిరెడ్డి, రోసిరెడ్డి, తులసమ్మ, వక్కెమ్మ, నరసమ్మలన్ గాచి రక్షించినావె, వారి గురు భక్తియున్ సేవా నిరతియున్, ధర్మ నిరతియున్ ఇసుమంత నా కనుగ్రహించి బ్రోవవే వరదా.

“సర్వలోక సాక్షిణే నమః” - విశ్వ సాక్షివి గదా ప్రభూ. నా హృదయస్తుడవైయున్న నీకు నా హృదయగత భావాలు తెలియదా. నీ దివ్య కరావలంబున మొసంగి నన్ను నీ శుభ్రమార్గంబున నడిపించుమా ప్రభూ. నీ

పంచశీల సూత్రంబును నీకు ప్రీతి పూర్వకముగా ఆచరించినట్లు చేయగదే తండ్రీ. (సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ దీనినే పంచ శీల సూత్రమన్నాను.)


ఇదే విధంగా ఇంకే నామాలకైనా అర్థం తెలుసుకొని ఆ నామాలకు సంబంధించిన లీలలు స్మరిస్తూ పూజ చేస్తుంటే, యాంత్రికము లాంఛన ప్రాయము అయిన పూజ పోయి, సజీవమైన పూజ చేయడం జరుగుతుంది. ఆ మహనీయుడు విశ్వ చైతన్యంతో తాదాత్మ్యం చెందియున్నారు. మనపై అనంత కరుణతో మన స్వరూపము దాల్చి మన మధ్య తిరిగినారు. నేటికీ సర్వవ్యాపిగా ఉంటూ కోరిన వారికి కోరిన చోటనే అనుభవమిస్తున్నారు. గనుక మనం వారి స్థితిని, శక్తి సామర్థ్యాలను అనుమానించకుండా ప్రార్థన పూజ చేస్తుంటే వారి కృప మాత్రమేగాక వారి భౌతిక దర్శనం పొందుచున్న ధన్యాత్ములున్నారు. అదేమిటి స్వామి అంటే "వాళ్ళుండే దాన్ని బట్టేగదయ్యా మన ముండేది" అన్నారు. గనుక నిత్యం ఒకే టైంలో పూజ చేస్తుండండి. బంధు మిత్రులు మన తీరికలేని పనులు మనను ఆపద సమయంలో ఆదుకోలేవు. ఆదుకునే నాథుడు - శ్రీస్వామివారొక్కరే ననేది బాగా గుర్తు పెట్టుకో, మరుపే మరణమన్నారు.

నమస్కారములతో, పెసల సుబ్బరామయ్య


**——— సద్గురు దేవా శరణం శరణం————**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | దారి నేర్పుతో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (వాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగమ్మబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నచ్చి సత్యాలు
4. నరిష్యవారికి సొమ్ము - నమ్ముకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి లలిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భక్త విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర